నూతన కమిటీ ఎన్నిక

పాల్వంచ, జూలై 17 : ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేటీపీఎస్ 5, 6 దశల సెంట్రల్ బాడీ సేమావేశం బుధవారం కేటీపీఎస్ ఏ కాలనీలోని కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సెంట్రల్‌బాడీ స్టేట్ ప్రెసిడెంట్ దాసరి శ్యాం మనోహర్, సెక్రటరీ జనరల్ మేడీ రమేశ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కూరపాటి రమేశ్, జెన్కో ప్రెసిడెంట్ మేకల నాగరాజు, సెక్రటరీ టి.రమేష్ ఆదేశాల మేరకు కొత్త కార్యవర్గం ఎన్నుకున్నారు. 5, 6 దశల రీజినల్ ప్రెసిడెంట్ వరకూటి శ్రీనివాస్, రీజినల్ సెక్రటరీ నాగెల్లి రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పోడెం కృష్ణను ఎన్నుకున్నారు. అనంతరం ఈ నూతన కమిటీని సీఈకి పరిచయం చేశారు.

కేటీపీఎస్ స్క్రాప్ తరలింపుపై విచారణ చేయాలి

పాల్వంచ, జూలై 17 : కేటీపీఎస్ పాత ప్లాంట్ స్క్రాప్ తరలింపులో జరిగిన అవినీతిపై నిపుణుల కమిటీతో విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలోనే కేటీపీఎస్ పాత ప్లాంట్ స్క్రాప్ తరలింపుపై ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కాటబోయిన వసుంధర, రంజిత్, సరోజ, తరుణ్ పాల్గొన్నారు.

21మంది పంచాయతీ సెక్రటరీల బదిలీ

టేకులపల్లి, జూలై 17 : మండలంలో 21మంది పంచాయతీ కార్యదర్శులు సాధారణ బదిలీల్లో భాగంగా వివిధ మండలాలకు బదిలీ అయ్యారు. కాగా వారి స్థానంలో వివిధ మండలాల నుంచి బదిలీపై నూతన కార్యదర్శులు రానున్నారు.

నూతన ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం, జూలై 17 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎస్సై వెంకటప్పయ్యను బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం ఎస్సైని కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కణితి రాముడు, దామెర్ల శ్రీనివాసరావు, సోయం నరసింహారావు, వాగే కృష్ణ, మట్టా అర్జున్ పాల్గొన్నారు.

ఆలిండియా నాట్యరవళి పోటీల్లో చిన్నారుల ప్రతిభ

పాల్వంచ, జూలై 17 : ఈ నెల 11, 12, 13 తేదీల్లో విశాఖపట్నంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన 35వ ఆలిండియా నాట్యరవళి డాన్స్ పోటీల్లో పాల్వంచకు చెందిన శ్రీ సంతోషిణి నాట్య నిలయం చిన్నారులు ప్రతిభ కనబర్చారు. కూచిపూడి సబ్ జూనియర్స్ విభాగం నుంచి ధాత్రి శ్రీసాయి ద్వితీయ బహుమతి, మాన్విత, సంకీర్తన కన్సోలేషన్, మీనాక్షి స్పెషల్ జ్యూరీ అవార్డులను కైవసం చేసుకున్నారు. కూచిపూడి జూనియర్స్ నుంచి కార్తీక కన్సోలేషన్, యోషిత స్పెషల్ జ్యూరీ అవార్డు, కూచిపూడి గ్రూప్ విభాగంలో యోషిత అండ్ గ్రూప్ సత్తా చాటుకుంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రామాలయంలో తొలి ఏకాదశి పూజలు

పాల్వంచలోని పెద్దమ్మగుడిలో కలశాలతో మహిళల ప్రదర్శన

అన్నపురెడ్డిపల్లి : పారాయణం చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట టౌన్ : ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భద్రాచలం, జూలై 17 : భద్రాద్రి దివ్యక్షేత్రంలో ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం అంతరాలయంలోని ధ్రువమూర్తులకు ఏకాంతంగా అభిషేక తిరుమంజనం జరిపారు. అదేవిధంగా స్వామివారి నిత్యకల్యాణ మూర్తులకు బేడా మండపంలో సహస్ర నామార్చాన నిర్వహించారు. ఏడాదిలో వచ్చే 24 ఏకాదశి తిథుల్లో నాలుగు అత్యంత ప్రాధాన్యత కలిగిఉన్నాయి. అవి తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, ఉత్థాన ఏకాదశి, భీష్మ ఏకాదశి ఈ నాలుగు ఏకాదశి తిథుల్లో స్నాన, దాన, జప, హోమాదులు నిర్వహిస్తే అత్యంత ఫలప్రదమని పండితులు తెలిపారు. సాయంత్రం స్వామివారికి తిరువీథి సేవ జరిపారు. అలాగే చప్టా దిగువన వేంచేసి ఉన్న శ్రీకృష్ణాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30వరకు విష్ణు సహస్రనామ పారాయణం జరిపారు. తొలి ఏకాదశిరోజున పేలాల పిండిని తినాలని ఎప్పటి నుండో వస్తున్న ఆచారంగా ఆయన తెలిపారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, జూలై 17 : మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఏకాదశి పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

దుమ్ముగూడెంలో...

దుమ్ముగూడెం, జూలై 17: తొలి ఏకాదశి సందర్భంగా రేగుబల్లిలో ఉన్న పాండవ కృష్ణా భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అందరూ కలిసి కృష్ణుడిని ఆరాధించారు.

అశ్వారావుపేటలో...

అశ్వారావుపేట టౌన్, జూలై 17 : పండుగలలో తొలిపండుగ అయిన ఏకాదశి పండుగను పురస్కరించుకుని బుధవారం భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

మణుగూరులో పీరీలను ఊరేగిస్తున్న ముస్లింలు

చుంచుపలి :పెనగడపలో..

రేపల్లెవాడలో పీరీలను ఊరేగిస్తున్న ముస్లీం మైనార్టీలు

జిల్లాలోని అన్ని మండలాల్లో ముస్లిం సోదరులు మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని పీరీలను ఊరేగించి ప్రత్యేక నమాజును ఆచరించారు. భక్తులు అగ్ని గుండంలో నిప్పులపై నడిచి తమ భక్తిని చాటుకున్నారు. పీరీలకు పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.
–నమస్తే నెట్‌వర్క్

పలు మండలాల్లో జోరు వర్షం

కరకగూడెంలో పంటపొలాలను ముంచేత్తిన వరద

పూర్తిగానీట మునిగిన సీతమ్మవారి నారచీరెల ప్రాంతం

భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న గోదావరి
మణుగూరులో 106 మి.మీ వర్షపాతం నమోదు
పర్ణశాలలో నీటముగిని సీతమ్మ నారచీరెల ప్రాంతం
కరకగూడెంలో కోతకు గురైన చిరుమళ్ల వంతెన

భద్రాచలం/ మణుగూరు టౌన్/ పర్ణశాల/ కరకగూడెం, జూలై 17: భద్రాద్రి జిల్లాలోని పలు మండలాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకూ జోరు వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో వాగులు వంకలు పొంగిపొర్లాయి. మణుగూరులోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రధాన వీధులు చెరువులను తలపించాయి. సింగరేణి ప్రాంతంలో 106 మి.మీ వర్షపాతం నమోదైంది. బొగ్గు గనుల్లో వర్షపు నీరు చేరడంతో పీకేవోసీలో ఆరువేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 1.38 లక్షల క్యూబిక్ మీటర్ల బీబీ వెలికితీతకు ఆటంకం ఏర్పడింది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.

పూర్తిగా నీటమునిగిన నారచీరెలు..

వర్షాల కారణంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలోని సీతవాగు పొంగింది. చారిత్రక నారచీరెల ప్రాంతం పూర్తిగా నీటమునిగింది. దీంతో భక్తులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఇక దుమ్ముగూడెం మండలం గౌరారం వద్ద ఉన్న చిన్న గుబ్బలమంగి వాగు అలుగుపడి ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ప్రగళ్లపల్లి పంచాయతీలోని సున్నంబట్టి, బైరాగులపాడు ప్రధాన రహదారిపై దొంగవాగు పొంగి ప్రవహిస్తోంది.

కోతకు గురైన వంతెన..

కరకగూడెం మండలంలో చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. వరద తాకిడి కారణంగా కరకగూడెం – చిరుమళ్ల వంతెన కోతకు గురైంది. అలాగే, సమత్‌భట్టుల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న చప్టా ప్రమాదకరంగా ఉండడంతో ఎస్ఐ రాజేందర్ పరిశీలించి రక్షణ ఏర్పాట్లు చేశారు.

పెరుగుతున్న గోదావరి వరద

భద్రాచలం వద్ద గోదావరి వరద క్రమంగా పెరుగుతోంది. మంగళవారం రాత్రి 10 గంటలకు 13.4 అడుగులు ఉన్న గోదావరి బుధవారం సాయంత్రం 6 గంటలకు 18.6 అడుగులకు చేరుకుంది.

స్టిట్ ఇంక్లైన్ గని ప్రమాద మృతులకు నివాళులు

ఇల్లెందు రూరల్, జూలై 17 : 1938లో మొహర్రం రోజున ఏరియాలోని స్టిట్ ఫిట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో దాదాపు 43 మంది కార్మికులు మృతిచెందడం జరిగిందని, ఈ ఘటన చాలా బాధాకరమని ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. బుధవారం గని ప్రమాదంలో మృతిచెందిన అధికారులు, ఉద్యోగులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడారు. 1938 మార్చి 12న రాత్రి 11 గంటలకు గనుల మేనేజర్ ఆండ్రూస్ ఆధ్వర్యంలో పని జరుగుతున్న తరుణంలో పెద్ద బండ కూలడంతో కార్బన్‌మోనాక్సైడ్ గోడలు కూలిపోయి విషవాయువు విడుదలైందన్నారు. దీంతో అక్కడ పనిచేస్తున్న 43మందిలో 37మంది పురుషులు, 6 గురు మహిళా ఉద్యోగులు విషవాయువును పీల్చడంతో ప్రాణాలను కోల్పోయారన్నారు. దీంతో మొహర్రం రోజును సెలవుదినంగా సంస్థ ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం గిరిధర్‌రావు, ఇంజినీర్ నరసింహారాజు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం సివిల్ రవికుమార్, అధికారులు ధనుంజయ్‌రెడ్డి, అంజిరెడ్డి, శివకుమార్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం తరుపున నాయకులు మహబూబ్ పాల్గొన్నారు.

నాటి ఘటన దురదృష్టకరం : దిండిగల

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లెందు రూరల్, జూలై 17 : మొహర్రం రోజున గని ప్రమాదంలో 43మంది మృతిచెందడం చాలా దురదృష్టకరమైన ఘటన అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. బుధవారం స్టిట్ ఫిట్ ఏరియాలో అప్పట్లో మృతిచెందిన సమాధుల వద్ద టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ జాఫర్ హుస్సేన్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లెందుకు పూర్వవైభవం తెచ్చే విధంగా ఏరియా జీఎం జాన్ ఆనంద్ కృషి చేయాలన్నారు. నూతన బొగ్గు బావులను ఏర్పాటు చేసి కార్మికుల వారసులకు జీవనోపాధి చూపించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, లాల్‌సింగ్, పరుచూరి వెంకటేశ్వరరావు, ఎండీ జబ్బార్, అబ్దుల్ నభి, రాచపల్లి శ్రీను, సర్దార్, హరిప్రసాద్ యాదవ్, రబ్బు, చాంద్‌పాష, లలిత్‌పాసి, మునిగంటి శివ, గిన్నారపు రాజేశ్, పాలడుగు రాజశేఖర్, సత్యనారాయణ, రాము, ఇమ్రాన్, రామ్‌లాల్ పాసి, గోపాల్, జనార్ధన్, కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

నేడు రైతు నేస్తం కార్యక్రమం

అశ్వారావుపేట టౌన్, జూలై 17 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ సిస్టం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తుండగా నియోజకవర్గ కేంద్రాన్ని రైతువేదికలో సాయంత్రం 4గంటలకు జరిగే కార్యక్రమానికి హాజరవుతారని బుధవారం ఏవో నవీన్ తెలిపారు. కార్యక్రమానికి రైతులు హాజరవ్వాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వాగులోంచి నడిచి వెళ్తున్న వైద్యబృందం

పాల్వంచ రూరల్, జూలై 17 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఉల్వనూరు, జగన్నాథపురం పీహెచ్‌సీ డాక్టర్లు ప్రజలకు సూచించారు. ఉల్వనూరు పీహెచ్‌సీ పరిధిలోని చిరుతానిపాడు గోత్తికోయల గ్రామంలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జ్వర బాధితులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. రోడ్డు మార్గానికి రెండు కిలోమీటర్ల దూరంలో చిరుతానిపాడుకు వైద్యసిబ్బంది కాలినడకన చిన్నచిన్న వాగులు, వంకలు దాటుతూ వెళ్లి వైద్యసేవలందించారు. కార్యక్రమంలో డాక్టర్లు రాజు, ప్రతాప్, తేజశ్రీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ డీఆర్‌లను విడుదల చేయాలి

అశ్వారావుపేట టౌన్, జూలై 17 : విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం అందించాల్సిన పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఆర్‌లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి శరత్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న హెల్త్ ట్రస్ట్‌ను సమర్థంగా కొనసాగించాలని, కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యసౌకర్యం కల్పించాలని, పెన్షన్ కమిటేషన్ రికవరీ పిరియడ్‌ను 15 నుంచి 12 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వెన్లీ, మండల అధ్యక్షుడు పున్నం పుల్లయ్య, విస్వామిదాసు, సీహెచ్ బ్రహ్మారావు, భూషన్‌రావు, కె సుధకార్, ఎల్ రాములు, నారాయణరావు, ఆర్ వెంకటేశ్వరావు, సుబ్రమణ్యంతో పాటు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ

ఆర్థికసాయం అందజేస్తున్న తాటి

అశ్వారావుపేట టౌన్, జూలై 17 : అశ్వారావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించారు. ఎస్సై స్వగ్రామమైన నర్సంపేట మండలం నారక్కపేటలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు హాజరైన ఆయన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి ఎస్సై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు రూ.25 వేల చెక్కును అందించారు.

పలువురి నివాళి

అన్నపురెడ్డిపల్లి, జూలై 17 : అశ్వారావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన శ్రీరాములు శ్రీను చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సై చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

భద్రాచలం, జూలై 17 : పట్టణంలోని సీతారామచంద్రస్వామివారి దేవస్థానం వద్ద బుధవారం గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమివ్వడంతో పోలీసులు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎవరైనా గుర్తు పడితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా ఎస్సై 8712682160 నెంబర్‌కు కానీ సమాచారమివ్వాలని పోలీసులు తెలిపారు.

గంజాయి పట్టివేత

పాల్వంచ, జూలై 17 : ఛత్తీస్‌గఢ్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం పాల్వంచలో పట్టుకున్నారు. సుమారు రూ.15 లక్షల విలువైన 75 కిలోల గంజాయిని కారులో తరలిస్తుండగా పాల్వంచలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన నరదేవ్ సింగ్, అతుల్‌పాల్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని కారును సీజ్ చేశారు. నిందితులను పాల్వంచ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

తెలంగాణ ఉద్యమకారుడి మృతి

తిరుపతి (ఫైల్)

చండ్రుగొండ, జూలై 17 : తెలంగాణ ఉద్యమకారుడు(కళాకారుడు) పాలడుగు తిరుపతి(80)అనారోగ్యంతో బుధవారం తెల్లవారుఝామున ఇంటి వద్ద మృతిచెందాడు. 2001నుంచి కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడు. తాను స్వతహాగా కళాకారుడు కావడంతో డప్పు వాయిస్తూ, పాటలు పాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేకతను చాటుకున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచాడు. మృతదేహానికి ఉద్యమకారుల జేఏసీ నాయకులు నివాలర్పించారు. గాదె లింగయ్య, ఎస్‌కే జాఫర్, గుగులోత్ రమేశ్, శ్రీరాముల రమేశ్, సైదయ్య, అన్వర్, చల్లపల్లి రాజా, సులగం శ్రీను, నాబీద్, దుంప అర్జున, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు కుక్కముడి తిరుపతి ఉన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

దుమ్ముగూడెం, జూలై 17 : సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న చేపట్టే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గద్దలమడుగు చెరుపల్లి జిన్నగట్ట, మారియగూడెం గ్రామాల పర్యటన సందర్భంగా ఆయన కరపత్రాలను విడుదల చేశారు. పోడు సాగుచేసుకొని జీవిస్తున్న వారందరికీ వెంటనే హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ కోనబోయిన ధర్మరాజు, మడకం నాగేశ్వరరావు, వెట్టి ఇరమయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పినపాక, జూలై 17: భారీ వర్షాలు కురుస్తున్నందున మండలంలోని గోదావరి పరీవాహక ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి కోరారు. మండలంలోని ముంపు గ్రామాలైన రావిగూడెం, చింతలబయ్యారం, భూపతిరావుపేట, టీకొత్తగూడెంలో ఆయన బుధవారం పర్యటించి ప్రజలతో మాట్లాడారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నదికి వరద పోటెత్తుతున్నదని చెప్పారు. నది పరీవాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ సహకరించాలని కోరారు. అత్యవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. బయ్యారం ఎస్ఐ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ, రైతు భరోసా వర్తింప చేయాలి

టేకులపల్లి, జూలై 17 : తెలంగాణ రాష్ట్రంలో 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వర్తింపచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు రైతులకు శాపంగా మారాయని అన్నారు. ఎన్నికల ముందు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణ మాఫీ అన్నారు. ఇప్పుడు కుటుంబానికి రేషన్ కార్డు ఆధారంగా రుణమాఫీ అంటున్నారు. ఒకే కుటుంబంలో తండ్రీ కొడుకులకు క్రాప్ లోన్ ఉంది వారిలో ఎవరికి రుణమాఫీ వస్తుంది, తండ్రీ కొడుకుల మధ్య గొడవలు పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రైతుబంధు, రుణమాఫీ చేసిందన్నారు.

అన్నదానం మహాదానం

టేకులపల్లి, జూలై 17 : అన్నదానం మహాదానమని కోరం సురేందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మూడ్‌తండాలో పీర్ల చావిడి వద్ద మొహర్రం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మూడ్ వెంకటేశ్వర్లు, భూక్యా పూల్య, మూడ్ బిచ్చు, మూడ్ రమణ, రాజ్‌కుమార్, పవన్, గణేశ్, భూక్యా నాగేశ్వరరావు, లోకేశ్, హుస్సేన్, సుభాన్ పాల్గొన్నారు.

వైభవంగా రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, జూలై 17 : భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో బుధవారం సీతారాములకు నిత్య కల్యాణం వైభవంగా జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి సంప్రదాయబద్ధంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న 21మంది దాతలకు స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు.

రామయ్య సేవలో సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్ఎం భరతేశ్‌కుమార్ జైన్

భద్రాచలం, జూలై 17 : భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్ఎం భరతేశ్ కుమార్ జైన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆయనకు లక్ష్మితాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం చేసి, స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. ఆయన వెంట ఆలయ సూపరిన్‌టెండెంట్ లింగాల సాయిబాబా, వేద పండితులు హనుమత్ శాస్త్రి, అర్చకులు అమరవాది వెంకట్రాఘవన్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ నూతన డీఎంగా బీ.తిరుపతి

భద్రాచలం, జూలై 17 : భద్రాచలం నూతన ఆర్టీసీ డీఎంగా బీ.తిరుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత మూడేల్లుగా భద్రాచలం డిపోనకు డీఎంగా విధులు నిర్వహించిన రామారావును కరీంనగర్ కార్గో ఏటీఎంకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాద్ హెడ్ ఆఫీసులో విజిలెన్స్‌లో పనిచేస్తున్న తిరుపతిని భద్రాచలానికి బదిలీ చేశారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం

చర్ల, జూలై 17 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం ఆయన మండలంలో పర్యటించి తాలిపేరు ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టు భూములకు నీటిని విడుదల చేశార